




DBRC
Dalit Bahujan Resource Centre

**ఆంక్షలు, కట్టుబాట్లు,**
**సంప్రదాయాల నుండి బాలికలను**
**విముక్తులను చేద్దాం !**
**స్వేచ్ఛగా, సమానంగా,**
**గౌరవంగా ఎదగనిద్దాం !!**

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో**

## బాలికల హక్కుల పరిరక్షణకై

# రాష్ట్రవ్యాప్త ప్రచారోద్యమం

**అవని నుండి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినా, నైతికత విషయంలో మనము రోజు రోజుకీ దిగజారిపోతున్నాము. అందుకు కారణం మన అత్యాచార భారతం. నాగరికతకి నిదర్శనంగా చెప్పుకునే భారతదేశంలో బాలికల ఆక్రందనలు పెరుగుతున్నాయే కాని తగ్గడంలేదు. బాలికలపై అత్యాచార పర్వాలు కొనసాగుతూనే ఉన్నాయి. పుట్టిన నాటి నుండి గిట్టేదాకా తప్పని ఆంక్షలు, కట్టుబాట్లు, సంప్రదాయాలు పేరుతో బాలికలను వెనక్కి లాగుతున్నా, మొక్కవోని దీక్షతో అన్ని రంగాలల్లో రాణిస్తున్నారు. మరోపక్క లైంగిక వేధింపులు, హత్యాచారాలు, హత్యలతో దినమొక గండంగా పొత్తిళ్ళలో ఉన్న పాపాయిలు నుండి ముదిమిలో ఉన్న మహిళలు సైతం కామాంధుల దాహానికి బలౌతున్నారు.**

యూఎన్ఎఫ్‌పీఏ ఇండియా–2020 నివేదిక ప్రకారం, యుక్త వయసులో ఉన్న 51% చదువు లేని అమ్మాయిలు, ప్రాథమిక విద్యను మాత్రమే అభ్యసించిన, 47%మంది అమ్మాయిలు 18 సంవత్సరాలు లోపే వివాహం చేసుకుంటున్నారు. మన భారతదేశంలో 1.5 కోట్ల మంది అమ్మాయిలకు 18 ఏళ్లలోపే వివాహం చేసుకొంటున్నట్లు యూఎన్ఎఫ్‌పీఏ ఇండియా–2020 నివేదికలో తెలిపారు. బాలికా సంరక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా, నిర్భయ వంటి కఠిన చట్టాలు అమలవుతున్నా అత్యాచారాలు మాత్రం ఆగడం లేదు. బుద్ధుడు పుట్టిన పుణ్యభూమిలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, మనుషుల్లో రోజురోజుకీ పెరుగుతున్న పశు ప్రవృత్తిని తేటతెల్లం చేస్తున్నాయి.

**స్త్రీ లేకపోతే జననం లేదు - స్త్రీ లేకపోతే గమనం లేదు -**
**స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు - స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు**

**ఆడపిల్లను రక్షించుకుందాం-సృష్టిని కాపాడుకుందాం**

**బాలికల హక్కులను ఈ క్రింది విధంగా చెప్పవచ్చు:**

1. భ్రూణ హత్యలను వ్యతిరేకించే హక్కు 2. విద్యా హక్కు 3. సురక్షితమైన వాతావరణంలో పెరిగే హక్కు 4. కుటుంబ సభ్యుల వేదింపులను వ్యతిరేకించే హక్కు 5.ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు 6. బాల్య వివాహాలకు వ్యతిరేకించే హక్కు 7. లైంగిక వేధింపులను వ్యతిరేకించే హక్కు 8. పని ప్రదేశంలో లైంగిక వేధింపులను వ్యతిరేకించే హక్కు 9. అబార్షన్ హక్కు.

## బాలికల సంరక్షణ చట్టాలు:

**పోక్సో చట్టం- 2012 :** పద్దెనిమిదేళ్లలోపు పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయొచ్చు. నేరం రుజువైతే సాధారణ శిక్ష మొదలుకొని కఠిన కారాగార శిక్ష, జీవిత ఖైదు, మరణశిక్ష విధించొచ్చు. పన్నెండేళ్ల బాలికలపై అత్యాచారం చేసిన కేసులో ఉరిశిక్ష విధించేలా పోక్సో చట్టాన్ని సవరించారు.

**బాల్యవివాహాల నిరోధక చట్టం- 2006:** ఈ చట్టం ప్రకారం పద్దెనిమిదేళ్లలోపు బాలికలకు వివాహం చేయడం నేరం. బాల, బాలికలను వివాహం చేసుకున్న వ్యక్తులు, పెళ్లికి కారణమైన పెద్దలు, ఇరు కుటుంబ సభ్యులు ఈ చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు.

**బాలల న్యాయ పోషణ రక్షణ చట్టం- 2015:** ఈ చట్టం ద్వారా బాలికలు అవసరమైన రక్షణ, వసతి పొందవచ్చు.

**న్యాయసేవాధికార చట్టం-1987:** ఈ చట్టం ప్రకారం బాలబాలికలు న్యాయ సహాయం పొందటానికి అర్హులు.

**ఆర్టికల్-24:** పద్నాలుగేళ్ల పిల్లలను కర్మాగారాల్లో, గనుల్లో మరియు ఏ ఇతర అపాయకరమైన వృత్తుల్లో పని చేయించకూడదు.

**ఆర్టికల్- 30:** పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో, గౌరవప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో అభివృద్ధి చెందడానికి అవకాశాలు కల్పించాలి.

**ఆర్టికల్-45:** బాలలకు ఉచిత నిర్బంధ విద్య

అంతేకాక, బాధిత పిల్లలు లేదా వారి తరపున పెద్దలు ఎవరైనా **'నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్'** వెబ్ సైట్ లో నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. నమోదైన ఫిర్యాదులపై దేశవ్యాప్తంగా ప్రత్యేక బృందాలు పని చేస్తాయి. బాలలు ఏ పరిస్థితుల్లో ఉన్నా దేశంలో ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. లైంగిక వేధింపులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు ఈ వెబ్ సైట్ ఉపయోగపడుతుంది.

మానవత్వానికి, మృగత్వానికి జరుగుతున్న ఈ సంఘర్షణలో ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తల్లిదండ్రులు మగ పిల్లలను పెంచే విధానంలో మార్పు రావాలి. ఆడపిల్లలను తనను తాను రక్షించుకునే విధంగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడి మీద ఉంది. ప్రభుత్వాలు ఇంకా సమర్థవంతమైన చట్టాలు తీసుకువచ్చి బాలికలను రక్షించి, ఈ దేశ ఔన్నత్యాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో ఆడపిల్లల హక్కుల పరిరక్షణకున్న చట్టాలు వాళ్ళు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్న వివిధ పథకాలను తల్లిదండ్రులకు పిల్లలకు తెలియజేయాలనే లక్ష్యంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తున్నాము. కార్యక్రమంలో భాగంగా ఈ కర్తవ్య నిర్వహణలో భాగస్వాములు కావల్సిందిగా అందరినీ ఆహ్వానిస్తున్నాము.


**దళిత బహుజన రిసోర్స్ సెంటర్, ఆంధ్రప్రదేశ్**

డోర్.నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, భారత్‌పేట, అమరావతి రోడ్, గుంటూరు. ఫోన్: 0863-2254271

e-mail: apdbrc@gmail.com web: www.dbrcindia.org